నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 20 జూలై 2024 10పేజీలు



# రైతుల సూచనల మేరకే రైతు భరోసా అమలు చేస్తాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కరీంనగర్, కాల్వశ్రీరాంపూర్ రైతు భరోసా పథకం సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సూర్య కరీంనగర్ ప్రతినిధి / సూర్య కాల్వ శ్రీరాంపూర్








2లో

కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన

## రహదారులపై కేజీవీల్స్

- నిర్లక్ష్యంగా నాశనం చేస్తున్నారు
- కోట్ల ప్రజాధనం వృధా
- జిల్లా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అధికారులు

సూర్య కోరుట్ల రూరల్



కూర్చున్న కొమ్మను నరుక్కున్న చందంగా కొందరు తాము ప్రయాణించే రహదారులనే ఛిద్రం చేస్తున్నారు. నిర్లక్ష్యం మాటున రహదారులను నాశనం చేస్తున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన రహదారులపై కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్స్ నడుపుతూ రహదారులను గుంతలమయం చేసి ప్రమాదాలకు అనువుగా మారుస్తున్నారు. తమ స్వార్థం కోసం కోట్ల ప్రజాధనం వృధా అయ్యేలా చేయడమే కాకుండా సాధారణ ప్రయాణికులకు రహదారులను నరకప్రాయంగా మార్చుతూ ఇబ్బంది కలిగిస్తున్నారు. కేజీవీల్స్ మాటున జరుగుతున్న అతిపెద్ద వినాశనం గురించిన ప్రత్యేక కథనం..

6లో

## ప్రమాదం అంచులో ప్రయాణం..





కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో విద్యుత్ స్తంభం ప్రమాద స్థితిలో వుంది

- రంజిత్ ఫోటో గ్రాఫర్

## సమస్త ప్రకృతి శక్తితత్త్వం

- పురాణం మహేశ్వర శర్మ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సమస్త ప్రకృతి స్త్రీ శక్తితత్త్వం ముందుకు నడిపిస్తుందని నగునూర్ దుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు.కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న (మిగతా 2లో)



# మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

## - డిసిసి ప్రధాన కార్యదర్శి: తాళ్లపల్లి సంపత్ గౌడ్

**సూర్య - మానకొండూర్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీలో భాగంగా తొలిరోజే 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేసినందుకు రైతు పండుగ సంబరాలను శుక్రవారం గంగిపల్లి గ్రామంలోని పంటపొలలో నిర్వహించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసినందుకు గంగిపల్లి గ్రామ ప్రజలు రైతుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపి వారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతు నేస్తం కాంగ్రెస్ పార్టీ అన్నారు. మాట తప్పదు, మడమతిప్పని నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన రైతు రుణమాఫీ తో తెలంగాణ రాష్ట్ర రైతాంగం గ్రామాలలో రైతు పండగలు జరుపుకుంటున్నారని సంపత్ గౌడు అన్నారు.



ఎన్నికల హామీల్లో వరంగల్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు వేల కోట్లు అప్పు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. దేశానికి వెన్నుముక రైతు అయితే ఆ రైతుకు వెన్నుముక కాంగ్రెస్ పార్టీ అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయక రైతులను ముప్పు తిప్పలకు గురి చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ కాకుండా రైతులకు వాటి మిత్తిలు కట్టలేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ చలిగంటి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు మాసం రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజిత్ రావు, కో ఆప్షన్ సభ్యులు రావుల రవి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల రవి గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు బొడ్డు నరేష్, బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములకల ఎల్లయ్య,జగ్గయ్య, ఐలయ్య,మాశం సాగర్,రైతులు ఎల్లయ్య, రాజయ్య,నర్సయ్య, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని కాయకల్ప అవార్డు బృందం సభ్యులు డాక్టర్ హరిప్రియ, క్వాలిటీ మేనేజర్ సురేష్ లు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను చూసి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, ఏవో డాక్టర్ నారాయణ రెడ్డి లతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందితో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ మేనేజర్ సాగర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జమ్మికుంట సిఐ వరగంటి రవి

**సూర్య, జమ్మికుంట రూరల్**



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట సిఐ వరగంటి రవి అన్నారు. జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో శుక్రవారం సైబర్ నేరాలు యువత చెడు అలవాట్లు పై అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు మార్గంలో వెళ్లరాదని ఆయన సూచించారు. మైనర్ డ్రైవింగ్, సీసీ కెమెరాలు, డ్రగ్స్ మీద తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద చిన్నారి ఆపరేషన్ కు ప్రణవ్ బాబు సహకారం

**సూర్య, హుజురాబాద్**



ఓ చిన్నారి బ్రెయిన్ ఆపరేషన్ వైద్య ఖర్చులకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సహకారం అందించి తన ఉదారతను చాటుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం వావిలాలకు చెందిన శ్రీనివాస్ - స్వప్న దంపతుల కుమార్తె సహస్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆ చిన్నారికి బ్రెయిన్ ఆపరేషన్ చేయించవలసి ఉండగా ఆర్థికంగా లేని ఆ దంపతులు మదన పడుతుంటే వారి బాధలు తెలుసుకున్న ప్రణవ్ బాబు ముందుకు వచ్చి చిన్నారిని ఆదుకునే ఉద్దేశంతో వారికి హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసిని తెప్పించారు. శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సహస్ర తల్లిదండ్రులకు అందించారు. కాగా తమ పాప బ్రెయిన్ ఆపరేషన్ కు సహకరించిన ప్రణవ్ బాబు మేలును మరువలేమని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పట్ల యువజన కాంగ్రెస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రైతు రుణమాఫీ చేయడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలభిషేకం నిర్వహించారు. రైతుల ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, పంజాల సతీష్, బండ నవీన్, లంకదాసరి గంగరాజు, జంగ అనిల్, గడ్డం రాఘవేంద్ర, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ముక్క మహేందర్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రమేష్, జన్ను ప్రసాద్, బిట్ల సాయి తేజ, కొండ్ర నాగరాజు, కొండ్ర బాలు, రాజేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో శుక్రవారం ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. సరేందర్ రెడ్డి ఆకాశమే హద్దుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ దుర్గా మాత చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలకు మన రాష్ట్రంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, బోనం ద్వారా సమాజంలో ప్రేమ, వాత్సల్యంతో పాటు విజయాలను సాధించే వాతవరణం ఏర్పడుతుందని చెప్పారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలను చాలా గొప్పగా నిర్వహిస్తారని, అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన నిమ్మకాయల మాలను సమర్పిస్తారని పేర్కొన్నారు. అమ్మను శాంతింప చేయడానికై పోతరాజుల విన్యాసాలు చాలా ఆకట్టుకుంటాయని అన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంతో వేడుకగా నిర్వహిస్తూ సకల శక్తులను ప్రసాదించే గొప్ప ప్రక్రియని ఆయన గుర్తు చేశారు. ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని, రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని అన్నారు. పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో ఆకాశమే హద్దుగా నిర్వహించడం జరుగుతున్నదని, ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "మహా కనకదుర్గ.... విజయ కనకదుర్గ" "సకల శక్తిస్వరూపిణి శక్తి రూపిని" తదితర నృత్యాలు అలరించాయి. సుమారు 100 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 30 మంది పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీలో భాగంగా 1 లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, త్వరలోనే మిగతా రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ చేసి తీరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు కర్ర భగవాన్ రెడ్డి, సుకాశి యాదగిరి, అడిగొప్పుల సంపత్, పోతుల తిరుపతి, వడ్డేపల్లి కొమురయ్య, అడిగొప్పుల వెంకటయ్య, జున్నుతుల మధుకర్ రెడ్డి, మందాల అనిల్ రెడ్డి, ఎలువాక సదయ్య, చింతల హరీష్ రెడ్డి, మాడ ప్రతాప్ రెడ్డి, ఉగ్గి రవీందర్, బోడిపల్లి రమేష్, ఇటవీన సంపత్, బండి మహేష్, మహేష్, వడ్డేపల్లి అజయ్, వడ్డపల్లి రాజయ్య, ప్రేమ్ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జక్కే వీరస్వామి గౌడ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్ పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మాచర్ల నాగేశ్వర్ గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్స్ గ్రేషియా ఇప్పించటానికి కృషి చేస్తానని తెలిపారు. అదే గ్రామంలో గాజుల పర్శరాములు అనే వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందాడు. అతని భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ త్వరగా కాటమయ్య రక్షణ కవచాలు అందరి గీతా కార్మికులకు త్వరలో అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విదంగా గీతా కార్మిక కుటుంబాలకు తక్షణ సహాయం కింద దహన సంస్కారాలకు, హాస్పటల్ ఖర్చులకు తాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే సహాయం త్వరగా అందించి కుటుంబాలను ఆదుకోవాలని బుర్ర వెంకటేశం ఐఏఎస్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పల్లెర్ల కొమురయ్య గౌడ్, గ్రామాల గౌడ సంఘము నాయకులు బోనగాని రమేష్ గౌడ్, మద్ది మహేష్ గౌడ్, పలువురు గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి

**సూర్య, చొప్పదండి**



ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చొప్పదండిలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తహసీల్దార్ నరేందర్ కు వినతి పత్రం సమర్పించారు.ముదిరాజ్ కులస్తులను బిసి -డి నుండి బిసి -ఏ లోకి మార్చాలని,ముదిరాజ్ ఫినాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్లు నిధులు మంజూరు చేయాలని,చెరువులు, కుంటలు పై ముదిరాజ్ లకు హక్కు కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. అలాగే 50 ఏళ్ళు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని, మచ్యకారుల అభివృద్ధికి 75 శాతం సబ్సిడీ తో వివిధ పథకాలు అమలు చేయాలని,ఎలాంటి షరతులు లేకుండా సంఘంలో సభ్యత్వం కల్పించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుందేళ్ల బాలకిషన్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, నూనె చందు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

**సూర్య, జమ్మికుంట రూరల్:**

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. రైతు వేదిక దగ్గర కేక్ కట్ చేసి రైతులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. రుణమాఫీ సందర్భంగా రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్, గ్రామ అధ్యక్షులు గోశెట్టి నాగభూషణం, ఆకుల సంపత్, వెంకటేశ్వర్ రెడ్డి, రాందాస్ సదానందం, రాజ్ కుమార్, కొమురయ్య, మాజీ సర్పంచ్ రాచపల్లి రామయ్య, సారయ్య, మంగలి వెంకన్న, మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

దినపత్రిక

www.suryaa.com

జగిత్యాల

శనివారం 20 జూలై 2024 4


# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి

**సూర్య,రాయికల్**

అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, అలాగే మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల యొక్క పురోగతిని ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలతో పాటు వివిధ గ్రామా లలోని పాఠశాలలో చేపడుతున్న మౌలిక వసతుల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశం చారు.పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన పట్ల,పాఠశాల మౌలిక వసతుల సమస్యల పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల పరిషత్ లోని ప్రజా పాలన కేంద్రాన్ని తనిఖీ చేసి,సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో



చిరంజీవి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం జాబితా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంకం మమత సతీష్ తండ్రి అలుస హనుమంతు అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. అలాగే సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామ నాయకులు తిరుకోవెల ఆంజనేయులు అన్న శ్రీనివాస్ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారివెంట నాయకులు మల్లేష్,మల్లారెడ్డి,సిరిగి రాజిరెడ్డి,బొనగిరి నారాయణ,గోపాల్,అరవింద్,తదితరులు ఉన్నారు.

## కాలువలు వరిసాగుకు అనుగుణంగా ఆధునికరించాలి

### - ఎస్సారెస్పీ ఈఈ ఖాన్

**సూర్య జగిత్యాల**

ఆయకట్టు సాగు కోసం నిర్మించిన కాలువలు వరిసాగుకు అనుగుణంగా ఆధునికరించాలని ఎస్సారెస్పీ ఈఈ ఖాన్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో ఆయకట్ట సాగు 1 లక్ష ఎకరాల నుండి 3 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాలువలు కేవలం ఆరుతడి పంటల సాగుకే డిజైన్ చేయడం జరిగిందని ఈ కాలువలు వరిసాగుకు అనుగుణంగా ఆధునికరించకపోతే రాబోయే రోజుల్లో చివరి భూముల పంటల సాగుకు సరిపడా నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు.

## వైభవంగా సామూహిక గోరింటాకు ఉత్సవాలు

**సూర్య -కోరుట్ల**



ఆషాడ మాసాన్ని పురస్కరిం చుకొని పట్టణంలోని వాసవి దేవాల యంలో శు క్రవారం అమ్మ వారిని శాకాంబరి దేవిగా వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేసి పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో కుంకుమార్చన పూజ జరిపించారు. అనంతరం మహిళ సంఘం ఆధ్వర్యంలో సామూహిక గోరిం టాకు ఉత్సవాన్ని జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్ సంతోష్ , బుడికె శ్రీకాంత్ , కంతాల భాస్కర్ , కోటగిరి శైలజ భక్తులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని 35 వ వార్డులో గల డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు నాణ్యత తో, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వారి వెంట బల్దియా కమిషనర్ సమ్మయ్య, 35 వార్డ్ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ -రఘు, టిపిఓ, ఇంజనీర్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది ఉన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

**సూర్య -కోరుట్ల**

సీజనల్ వ్యాధుల పట్ల జరిగే నష్టాల గురించి మున్సిపల్ కమిషనర్ బొట్టు తిరుపతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో లు శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగేపట్టణంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం తో పాటు వార్డ్ నెంబర్ 1, 9,27 లను కమిషనర్ సందర్శించి ఇళ్లలోపల నిలువ ఉన్న నీటిని తొలగించడం జరిగింది. అంతే కాకుండా వార్డులలో ఆంటీలార్వల్ స్ప్రే చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. కల్లూరు రోడ్డులో గల %గ్లానూ% గర్ల్స్ పాఠశాల నందు విద్యార్థులకు ఫ్రైడే డ్రైడే గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1వార్డ్ సభ్యులు సంఘ మాలతి ,9వార్డ్ సభ్యులు పోగుల ఉమా రాణి ,27 వార్డ్ సభ్యులు గుండోజి శ్రీనివాస్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సూపర్వైజింగ్ ఆఫీసర్ లోకల్ బాడీస్ %వీ%. రఘువరన్ కోరుట్ల పురపాలక సంఘం ఆఫీసును, ప్రజా పాలన కేంద్రాలను, పురపాలక సంఘం యొక్క డంపింగ్ యార్డ్ ను సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా వన మహోత్సవం లో భాగంగా జగిత్యాల రోడ్ లో చెట్లను నాటడం జరిగింది.

## ఘనంగా ఆషాడ మాస బోనాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో శుక్రవారం ఆషాడ మాసం బోనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నుండి విద్యార్థులు, బోనాలతో ర్యాలీగా స్థానిక గాజుల పోచమ్మ వరకు వెళ్లి పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతురాజు వేషాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్స్ బి. శ్రీధర్ రావు, బి. హరిచరణ్ రావు, బి. రజిత , బి. అజిత, జే. మౌనిక, కె. కిషన్, జే. రాజు లతోపాటు గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్, ఉపాధ్యాయులు పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## సీఎం, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం గుళ్ళ కోట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని, రైతు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , సహచర మంత్రులు నాయకత్వంలో రైతులకు ప్రభుత్వం ఇటీవల లక్ష రూపాయల రుణ మాఫీ ప్రకటించి నిధులు విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగొని సత్యం గౌడ్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటాలు కు పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి,భూసారపు భూమయ్య యూత్ అధ్యక్షులు, గోనె సురేష్ అలాగే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిసగోని అంజయ్య బిసగొని తిరుపతి, బిసగొని రాజు గోనె తిరుపతి గోనె వెంకటేష్ పోన్నం లక్ష్మణ్ గొల్లపల్లి శంకరయ్య జంగిలి లక్ష్మణ్ గుండ మహేష్ రైతులు,తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థినికి లాప్ టాప్ అందించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని అంబారిపేట గ్రామానికీ చెందిన పేదింటి విద్యార్థి అంగడి జ్యోత్స్నకు శుక్ర వారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లాప్ టాప్ అందించారు. చదువులో నైపుణ్యంను చాటుతూ హైదారాబాద్ లోని సి బి ఐ టి ఉన్నత కళాశాలలో బిటెక్ లో సీటు సంపాదించింది. కేంద్ర సహాయ మంత్రిని కలిసి తన చదువు కోసం లాప్ టాప్ కావాలని కోరగా స్పందించిన కేంద్ర మంత్రి ఆధునిక టెక్నాలజీ కలిగిన లాప్ టాప్ ను అందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు,మల్యాల మారుతి,గంద్ర విజయ్ రావు,కాసోజి ప్రతాప్, కథలాపురం మహేష్,రవితేజ బొర్రాగల్ల , రమేష్,కరిపె సాగర్, గంగాధర్, మనోజ్, గణేష్, కార్తీక్, గంగారెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

## నర్సింగాపూర్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మండలం నర్సింగాపూర్, వంజరి పల్లె గ్రామాల రైతులు, స్థానిక నాయకులు శు క్రవారంనాడు గ్రామం లోని పంచాయతీ కా ర్యా ల యం సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం రుణమాఫీ సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత 1 లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతులు నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## అర్హత ఉన్న అందని రుణ మాఫీ

**సూర్య జగిత్యాల**



అర్హత ఉన్న రుణ మాఫీ రాలేదని జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేటకు చెందిన పల్లె గంగాధర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ గత ఏడాది రూ. 55వేలు ఎస్బిఐ లో ఋణం పొందానని, నాకు ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధుల విడుదలలో మాఫీ రాలేదన్నాడు. బ్యాంకు లో వెళ్లి అడిగితే కలెక్టర్ కార్యాలయంలో కలవుమని అంటున్నారన్నారు. అధికారులు స్పందించి తనకు రుణ మాఫీ వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు.



సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 20 జూలై 2024
5

# నాయబ్ తహసీల్దార్ కు వినతి

### -సిద్ధంగా ఉన్న ఆ 63 క్వార్టర్ ల వివరాలు తెలపండి -సింగరేణి క్వార్టర్స్ బాధితులు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని లక్ష్మీ నగర్ కు ఆనుకొని ఉన్న సింగరేణి క్వార్టర్లను యాజమాన్యం నిరంకుశంగా, ఏకపక్ష నిర్ణయాలతో కూల్చివేయడం సరికాదని, హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ బాధితులు శుక్రవారం రామగుండం నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నివాస యోగ్యానికి ఏమాత్రం కూడా అనుకూలంగా లేని క్వార్టర్ లను సింగరేణి అధికారులు తమకు కట్టబెట్టాలని చూస్తున్నారని, నివాసానికి పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్న క్వార్టర్ లను మాత్రమే తమకు కేటాయించేలా చూడాలంటూ నాయబ్ తహసీల్దార్ ను కోరారు. ఇప్పటికే విద్యుత్, మంచినీటి సౌకర్యాన్ని నిలిపివేసిన అధికారులు, కోర్టు జోక్యంతో పునరుద్ధరించారని, నివాసయోగ్యానికి అనుకూలంగా ఉన్న క్వార్టర్లను సింగరేణి అధికారులు కేటాయించే విధంగా చూడాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం, ఇద్దరి మధ్య పర్యవేక్షకునిగా రామగుండం తహసిల్దార్ ను సుమోటోగా నియమించిందని ఆ



వినతి పత్రంలో పేర్కొన్నారు. సింగరేణి తరపు న్యాయవాదులు 63 క్వార్టర్లను పూర్తిస్థాయి సదుపాయాలతో సిద్ధం చేశామని హైకోర్టుకు తెలియజేయడం జరిగిందని, అధికారులు సిద్ధం చేసిన 63 క్వార్టర్ల కు సంబంధించిన వివరాలు తమకు ఇవ్వాలంటూ బాధితులు కోరారు. గురువారం నిర్వహించిన క్వార్టర్ ల కౌన్సిలింగ్ లో కోర్టులో సూచించిన విధంగా 63 క్వార్టర్ లకు సంబంధించిన వివరాలు ఏమి చెప్పకుండా 140 క్వార్టర్ లు ఉన్నాయని వాటిలో ఏదో ఒకటి ఎంచుకోండి అని చెప్పడంతో పాటు ఇంకా కొన్ని రిపేర్లు చేసేది ఉంది అంటూ చెప్పడాన్ని తాము ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియడం లేదంటూ ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సోమవారం నాడు జరగబోయే కౌన్సెలింగ్ లో సింగరేణి అధికారులు సిద్ధం చేసి ఉంచిన 63 క్వార్టర్ ల వివరాలు తమకు ముందస్తుగా ఇవ్వాలంటూ బాధితులు విజ్ఞప్తి చేశారు. తమకు పర్యవేక్షకునిగా ఉన్న రామగుండం తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో నాయబ్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం బాధితులు సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో అందుబాటులో ఉన్న అధికారులకు హైకోర్టులో పేర్కొన్న విధంగా సిద్ధం చేసి ఉంచిన 63 క్వార్టర్ల జాబితాను తమకు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్వార్టర్స్ పోరాటపక్ష బాధ్యులు తోట వేణు, నర్సింహ రాజు, రామకృష్ణ, శ్రీనివాస్, రామస్వామి, వెంకటేష్, సమ్మయ్య, రమేష్, దేవ వెంకటేష్, సతీష్, శంకర్, భాస్కర్, జర్సన్ రాజు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనలో దొంగల చేతివాటం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సముదాయ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులు తదితరులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయగా,సమావేశం అనంతరం భోజన సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు భోజనం చేస్తుండగా కార్యకర్తల పాయింట్ జేబుల నుండి అపరిచిత దొంగలు డబ్బులు కొట్టేసినట్లు బాధితులు ఫంక్షన్ హాలులో మాట్లాడుకుంటున్నారు. బాధితులు ఒకరు తర్వాత ఒకరు బయటికి వస్తున్నారు. ఓ గ్రామానికి చెందిన కార్యకర్తవి 25 వందలు, ఓ గ్రామానికి చెందిన కార్యకర్తవి 15 వేల 9 వందలు, మరో గ్రామానికి చెందిన వ్యక్తివి 46 వందలు, మరో గ్రామ బాధితుని రూ 3 వేలు రూపాయలు పోయినట్లు వారు చర్చించుకుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే బాధితులు ఇంకా ఎంతమంది బయటకు వస్తారో వేచి చూడాలి.అంతమంది పోలీస్ బలగాల మధ్యలో కూడా దొంగల చేతివాటం చూపించడం చర్చనీయాంశంగా మారింది.

## ఇండస్ట్రీయల్ విజిట్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎంబీఏ ఫైనల్ ఇయర్, మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఇండస్ట్రియల్ విసిట్ లో భాగంగా హైదరాబాద్లోని పటాన్చెరు లో ఉన్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కంపెనీ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జరుగుతున్న హెవీ ఎలక్ట్రికల్ మరియు వాటి ఉత్పత్తి ప్రక్రియలు ప్రొడక్షన్, లేఅవుట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రక్రియ ,ఆర్గనైజేషన్ స్ట్రక్చర్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడుతూ తమ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకంలో కార్యాచరణలో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించే విధంగా ఇండస్ట్రియల్ విజిట్స్, ఫీల్డ్ ట్రిప్స్, సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగధిపతి డాక్టర్ ఆరిఫ్ సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ కౌసల్య రామ్మోహన్, ఉపాధ్యాయులు శ్రీలత, రమేష్ ,సాయి శ్రావణి సన తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 లో పీఓ,మేనేజర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం

**-కన్వీనర్ బత్తుల శంకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పీఓ,మేనేజర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని సింగరేణి ఆర్జీ-3 ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కన్వీనర్ బత్తుల.శంకర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు వర్షాలు కురుస్తున్న పని స్థలాన్ని మానిటరింగ్ చేయకపోవడం గని మేనేజర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నిర్లక్ష్యమని ఆరోపించారు. వీరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ సంఘటన కళ్లకు కట్టినట్టుగా కనబడుతోందని, ఈ సంఘటనకు బాధ్యులైన గని మేనేజర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందేలా చూడాలని యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఈ కుటుంబాలకి సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోటుకు కుమార్, సీనియర్ నాయకుడు కనుకుంట్ల బానేష్ బాదే పోశం, ములుగు నరేష్, కుమారస్వామి, కొండ్ర ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గోరింటాకు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గోరింటాకు ఉత్సవాలను శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వారి యొక్క చిన్నారులకు పాఠశాల ఆవరణలో గోరింటాకు ను చేతులపై వివిధ విభిన్నమైన ఆకృతుల్లో తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేతులు ఎరుపు రంగులో రావడం చేత వారు ఎంతగానో మురిసిపోయారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా మహిళా మణులు 50 మంది పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో గోరింటాకు పండుగను ప్రతి సంవత్సరం కూడా పాఠశాలలో జరపడం జరుగుతుందని, అదేవిధంగా ఈ గోరింటాకు చిన్నారులకు పెట్టినట్లయితే వారి శరీరంలో ఉన్నటువంటి వేడిని తొలగిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, గౌతమి, పద్మ, సన, జేబా, గౌసియా, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బూతులు తిడుతూ కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జాడి తిరుపతి కోరాడు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10న గ్రామంలో గట్టు పంచాయితీ సమయంలో కొత్తపల్లి గ్రామానికే చెందిన బండి సతీష్ కులం పేరుతో తిట్టి కొట్టాడని వాపోయాడు. దీనిపై ఈనెల 11న బసంత్ నగర్ పోలీసులకు పిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని, కులం పేరుతో తిట్టి, కొట్టిన వ్యక్తి సతీష్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జాడి నర్సయ్య, జాడి రాజు, బోరుకుంట్ల వెంకటేష్ ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

**సూర్య ఓదెల**



మండలం లోని కొలనూర్ గ్రామంలో నూతనంగా ఒక కోటి 56 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంతో పాటు, కొలనూర్ నుంచి ఓదెల, కొత్తపల్లి నూతనంగా నిర్మించిన రోడ్డు ను మంత్రుల బృందం తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో పాటు గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్పగుచ్ఛం అందించి మంత్రులకు ఘన స్వాగతం పలికారు. మంత్రులు మాట్లాడుతూ ఆస్పత్రి ఆధునీకరణ తో గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచినట్లు తెలిపారు. నిరుపేద ప్రజలకు అత్యుత్తమ చికిత్స అందించడం కోసం గతంలో కంటే చాలా రకాల వ్యాధులకు చికిత్సలను ఆరోగ్యశ్రీలో పొందుపరిచామని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు జిల్లా కాంట్రాక్టర్ కోయ శ్రీ హర్ష పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, సామ ఢిల్లీ శంకర్, ఎస్పీ రాజయ్య గౌడ్, పర్ష రమేష్, కర్రె సంజీవరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రమంతట ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

**- పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యూజే.**

**సూర్య కాల్వశ్రీరాంపూర్ 04.**

ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు, ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన రహదారులపై కేజీవీల్స్

**సూర్య కోరుట్ల రూరల్**

### నాడు అలా....

పట్టణం నుండి గ్రామాలకు లింకు రోడ్లు కావాలని ఒకప్పుడు ధర్నాలు జరిగేవి. గ్రామాలకు రహదారులు సరిగా లేక ప్రయాణికులు నానా అవస్థలు పడేవ్వారు. రోగులైతే చస్తూ బతుకుతూ ప్రయాణం చేసేవారు. గర్భిణిలు ఈ దారిలో ఉండే గుంతల వల్ల మధ్యలోనే పురుడు పోసుకునే వారంటూ చెప్పుకునేవారు. వర్షాకాలం అడుగు తీసి అడుగువేయలేని అధ్వాన స్థితిలో గ్రామాలకు వెళ్లే రహద్దారులు భయానకంగా ఉండేవి. ఇదంతా ఒకప్పటి మాట.

### నేడు ఇలా...

ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాల నుండి గ్రామాలను అనుసంధానించే రహదారులపై ప్రత్యేకంగా దృష్టి సారించి కోట్లకొలది నిధులు వెచ్చించడంతో ఈ రహదారుల దశ మారిపోయింది. కడుపులో చల్ల కదలకుండా హాయిగా ప్రయాణం చేసే రోజులు వచ్చాయి. అద్దల్లాంటి నల్లని థారు రోడ్లు ప్రతి గ్రామానికి మంజూరై అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నా అసలు కథ ఇక్కడే మొదలైంది.

### కేజీవీల్స్ తో ఛిద్రమవుతున్న రహదారులు....

కొందరి స్వార్థం ఈ మహర్దశను వినాశనంగా మార్చేస్తున్నది. కొందరి నిర్లక్ష్యం ఈ అద్దాల్లాంటి రహదారులను గుంతలు, చారలమయం చేస్తున్నది. దీంతో అద్భుతమైన రహదారులు కాస్తా వేసిన అతికొద్ది రోజులకే గుంతలమయమై ప్రమాద నిలయ్యాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా గ్రామాలు, పట్టణ శివారులోని పొలాలకు కేజీవీల్స్ నడపడం దీనికి ప్రధాన కారణంగా ఉంది. ట్రాక్టర్ యజమానులు ట్రాలీలో కేజీవీల్స్ తీసుకెళ్లి పొలంలో వాటిని అమర్చి దానికి సంబంధించిన పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ప్రజల సొమ్మే కదా మనదేం పోతుందనే నిర్లక్ష్యంతో వారు ఇంటి వద్దనే ట్రాక్టర్ కు కేజీవీల్స్ అమర్చి కిలోమీటర్లు దర్జాగా రోడ్డుపై నడుపుకుంటూ తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆ మార్గంలోని రహదారులను అడ్డగోలుగా నాశనం చేస్తున్నారు. ఎన్ని నిబంధనలు ఉన్నా వాటిని బేఖాతరు చేస్తున్నారు. సరైన నిఘా, పర్యవేక్షణ కూడా కరువవడంతో ఆడింది ఆటగా వారు వ్యవహరిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల ప్రజ్ఞాధనంతో నిర్మించిన రహదారులు కొద్ది రోజులకే శిథిలమవుతున్నాయి. గుంతలు ఏర్పడి ప్రమాద హేతువులుగా మారుతున్నాయి. రాత్రి పూట ఈ గుంతల కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి.

### వృధా అవుతున్న ప్రజా ధనం... పట్టించుకోని అధికార గణం.....

కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్స్ థారు రోడ్ల పై నడపవద్దు అంటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు. పగటి పూట సైతం గుంతలను తప్పించబోయి కుటుంబాలు ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా ఉన్నాయి. ఇదంతా పూర్తిగా కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్స్ నిర్లక్ష్యంగానే జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీవీల్స్ కు రబ్బర్ పట్టీల వంటివి అమర్చడం వంటి ప్రత్యామ్నాయాలు కూడా చూడకుండా సదరు వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తుంటే అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కేజీవీల్స్ తిప్పితే జరిమానా విధించి ట్రాక్టర్ జప్తు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే గ్రామాలలో పంచాయతీలు, పట్టణాల్లో మున్సిపాలిటీలు ఈ విషయాన్ని అంత సీరియస్ గా తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో రహదారి పాడైనప్పుడల్లా కొత్త రహదారులకు ప్రతిపాదనలు పంపడం.. ఒకవేళ మంజూరైతే మళ్లీ ప్రజాధనం ఖర్చు చేసి కొత్తవి నిర్మించడం.. లేదంటే ప్రజలు తమ ప్రాణాలను పణంగా పెట్టి అవే ప్రమాదకరంగా మారిన రహదారులపై ప్రయాణించడం.. ఇది షరామామూలుగా మారిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కేజీవీల్స్ తిప్పే ట్రాక్టర్స్ స్వాధీనం చేసుకుని సదరు యజమానులపై కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రజల సొమ్ము నష్టంతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది.

## మహిళల తోడ్పాటు తోనే సమాజ అభివృద్ధి

**సూర్య జగిత్యాల**



బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా జగిత్యాల నేతాజీ వోకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళా సాధికారత కేంద్ర బృందం వారు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత డిస్టిక్ కోఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ, నేటి సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందంటే అభివృద్ధి వెనక మహిళ ఉందని సమాజాన్ని గమనానికి మహిళ ప్రధానమన్నారు. మహిళా ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి సాధించినప్పటికీ మానసికంగా వెనుకబడి ఉన్నారని,పిల్లలకి భేటీ బచావో భేటీ కూడా గురించి వివరించారు. ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి, లింగ వివక్షత గురించి లింగ సమానత్వ గురించి వివరించారు. 181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపల్ గంగాధర్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం అశ్విని , జెండర్ స్పెషలిస్ట్ గౌతమి కళాశాల బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## రికార్డు లను పరిశీలించిన జిల్లా సహకార సంఘం అధికారి

**సూర్య మేడిపల్లి**



జిల్లా ప్రజపరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ,జిల్లా సహకార సంఘం అధికారి ఎం.రఘువరన్ శుక్రవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోనీ సహకార సంఘం యొక్క రికార్డు లను,రుణమాఫీ కి సంభందించిన రికార్డు లను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఎరువులకు సంభందించిన స్టాక్ రిజిస్టర్లు, పాయింట్ ఆఫ్ సేల్ మెషిన్ స్టాక్ నిలువలను పరిశీలించారు. పాయింట్ ఆఫ్ సేల్ ద్వారానే రైతులకు ఎరువులు సరఫరా చెయ్యాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో అడష్నన్ అధికారి కే.వేణుమాధవ్,సీ ఈ ఓ బొందయ్య సంఘా సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య ముస్తాబాద్**

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మాటప్రకారంలక్ష రూపాయల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గూడెం గ్రామశాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏళ్ల గౌడ్ మాజీ ఎంపీటీసీ బో ప్ప శ్రీదర్,బొప్పా విష్ణు, బొ ప్ప తిరుపతి,తాంద్ర గిరిరావు,ఏర్పుల హరిష్,శంకరయ్య,ఓదెల శ్రీను,శ్రవణ్ రావు,రాజన్న,మహేందర్,ప్రసాద్,మహేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునికి స్వాగతం పలికిన గ్రామస్తులు

**సూర్య - కథలాపూర్**



మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారయణకు శుక్ర వారం చింతకుంట ముకాస సభ్యు లు, గ్రామస్తులు పూల మాలలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం మున్నూరు కాపు సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నిక కాగా చింతకుంట మున్నూరు కాపు కులస్తుల పిలుపు మేరకు గ్రామానికీ రావడం, నాకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు గా తనకున్న రాజకీయ పరిచయాలతో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నన్ను ఆదరించిన కుల సభ్యులకు, వివిధ కులాల కుల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ%శీ% అధ్యక్షుడు వంచే శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి, ప్రభాకర్ ,అంబళ్ల శ్రీనివాస్, బజాజ్ మహేష్, చీర్లవంచ రమేష్ ,కుంట గంగారెడ్డి ,గోపు ప్రశాంత్, శశి, నవీన్ తదితరులు ఉన్నారు.

## దక్షిణ భారత దేశంలో చొప్పదండి నవోదయ కు మూడవ స్థానం

**సూర్య, చొప్పదండి**

2024- 2025 విద్యా సంస్థలమునకు గాను జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి దక్షిణ భారతదేశంలో మూడవ స్థానం సాధించి రికార్డ్ సృష్టించిందని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు.జూన్ 24 తేదీ నుండి జూన్ 26వ తేదీ వరకు జరిగిన దక్షిణ భారతదేశ ప్రిన్సిపాల్ కాన్ఫరెన్స్లో నవోదయ విద్యాలయ సమితి జాయింట్ కమిషనర్ చేతులు మీదుగా అవార్డును ప్రిన్సిపాల్ పి. మంగతాయారు కి బహుకరించారు. ఎం.విరక్షయ్, ఎం. రిషిత, బి. ధీరజ్, ఎన్. రేవంత్ గౌడ్, కె. సిద్దార్థ, ఎం. ధనుష్, జె. గణేష్, కె. కృష్ణ పదవ తరగతి, 12వ తరగతి లో అత్యుత్తమ ఫలితాలు సాధించి మొదటి వరుసలో నిలిచారు.ఈ ఫలితాలను సాధించిన అధ్యాపకులకు సహకరించిన విద్యార్థుల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు వెన్నంటి ఉండి ప్రతినిత్యం తమను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న విద్యాలయ చైర్మన్, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఇతర జిల్లా అధికారులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.










## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల

**సూర్య, చొప్పదండి**



జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష నోటిఫికషన్ విడుదల అయింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2024-2025 సంవత్సరంలో 5వ తరగతి చదువ ుతున్న విద్యార్థిని విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ కోరుతున్నామని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబర్ 16, 2024, పరీక్ష తేదీ జనవరి 18,2025 అని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయానికి మొదటి సారి అడిషనల్ కలెక్టర్ రావడంతో వారిని మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మర్యాద పూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి, మున్సిపల్ మేనేజర్ వెంకటి,కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 25వ సారి రక్తదానం చేసిన శాశ్వత రక్తదాత అశోక్

**సూర్య,రాయికల్**



జగిత్యాల పట్టణంలో అత్యవసరంగా "ఏ" పాజిటివ్ రక్తం గర్భిణీ స్త్రీ సర్జరీకి అవసరం కాగా, వారు న్యాయవాది అల్లె పురుషోత్తం ను సంప్రదించగా శాశ్వత రక్త దాత అయినటువంటి కుసనపెల్లి అశోక్ కి తెలపడంతో,ఆయన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు.25వసారి అశోక్ రక్తదానం చేయడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రజలు, యువత ముందుకు వచ్చి అత్యవసర పరిస్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయాలని ఆయన కోరారు.

## స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయాలి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీచేసిన జీవో 317 వల్ల ఎంతోమంది ఉపాధ్యాయ, ఉద్యోగులు నష్టపోయారని 317 జీవో బాధిత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కూరపాటి సత్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ లో జరిగిన సమావేశానికి విచ్చేసిన 317 జీవో ఉప సంఘం సభ్యులైన పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబులను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈరోజు జరిగే కాబినెట్ సబ్ కమిటీలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేస్తూ, స్థానికత ఆధారంగా ఉపాధ్యాయ, ఉద్యోగులను సర్దుబాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 317 జీవో బాధిత ఉపాధ్యాయులు డింగరి రవికుమార్. పి. జ్యోత్స్న,బి. వెంకటస్వామి, జి.రాజమౌళి, సిహెచ్.ఏసు,ఈ. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్3**

రాయికల్ మండలం లోని రామాజీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కు శుక్రవారం పాఠశాల పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులు గా గ్రామ మాజీ సర్పంచ్ లు బెజ్జంకి మోహన్, వాసరి రవి యాదవ్,ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ కటుకం రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని,బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకవచ్చారని,అందరూ గర్వించే మంచి దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు.వేల్పుల స్వామి యాదవ్ గ్రామస్తుడిగా పాఠశాల హిందీ పండితుడిగా, సామాజిక కార్యకర్త గా చేసిన సేవలు మరువలేనివని,ఉత్తేజం నిర్వహణలో సేవాకార్యక్రమాలు నిర్వహించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు.అనంతరం పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన వేల్పుల స్వామి యాదవ్,వల్వోజు శ్రీనివాస చారీ, తంగళ్ళపెల్లి సతీష్,అంజుంబేగం లను శాలువాలతో సత్కరించి మెమొంటో, పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తెనుగు రమేష్,లక్ష్మీ కాంతం,ప్రతాప్ రెడ్డి,మైస శేఖర్,బూసి రమ,జ్యోతి, యశోద,పూర్వ విద్యార్థులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య

**సూర్య -కోరుట్ల**

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ధీపా దాస్ మున్షి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ తో పాటు ఆరుగురు బి.ఆర్.ఎస్ కౌన్సిలర్లు చేరారు. శుక్రవారంకోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల కాంగ్రెస్ లోకి భారీగా చేరికలతో ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే.తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుంచి సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో ఆరు గ్యారంటీల అమలు, రెండు లక్షల రుణమాఫీ అమలు,పలు విప్లవాత్మక నిర్ణయాలు,తదితర అంశాల ప్రాతిపదికగా మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్న స్పందన వల్ల



కాంగ్రెస్ కు ఆకర్షితులు అయి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల నాయకత్వంలో పని చేసేందుకు, కోరుట్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసేందుకు,ప్రజా ప్రభుత్వ రథసారథి సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ధీపా దాస్ మున్షి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా,జువ్వాడి సోదరుల సమక్షంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు యాటం పద్మ , సజ్జు భాయ్,గంధం గంగాధర్, బద్ది సుజాత మురళి, జిందం లక్ష్మి నారాయణ, ఫర్ హాత్ బేగం అబ్దుల్ రహీమ్ లు గాంధీ భవన్ లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.వీరి చేరిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో తండ్రి,కొడుకులు తప్ప ఎవరూ మిగిలేల లేరని పలువురు స్థానికంగా చర్చించుకుంటున్నారు. రానున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహ భాగం స్థానాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## సీఎం రేవంత్,ఎమ్మెల్సీ జీవన్ చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని మైతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల చిత్ర పటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ ప్రారంభించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపీ రాజరెడ్డి,తలారి రాజేష్,గరిపెల్లి శ్రీనివాస్,బూస గంగమల్లయ్య, అనుమళ్ళ సత్య నారాయణ,నెమిళ్ల స్వామిరెడ్డి, శివానంద రెడ్డి,కొల్ల బుచ్చిరెడ్డి,కొల్ల వేణు,సత్యనారయణ రెడ్డి, వంగ మల్లయ్య,బాబు, ఎల్లయ్య,నారాయణ,గంగారం,పోచయ్య, పెద్ద గంగారాం,అంజన్న తదితరులు పాల్గోన్నారు.



## జిపి కార్మికుల బిక్షాటన కు చర్యలు తప్పవు

**- ఎంపీడీవో శ్రీవాణి**

**సూర్య శంకరపట్నం 02**

మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు జీతాలు రావట్లేదు అంటూ కేశవపట్నం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే చిరు వ్యాపారుల దుకాణాల వద్ద పరిశుద్ధ కార్మికులు భిక్షాటన చేపట్టారు. ఈ విషయంపై మండల అధికారి ఎంపీడీవో శ్రీ వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికునికి గ్రామ పంచాయతీలో నిధులు మంజూరు అయ్యాయని శుక్రవారం నాడు గ్రామ కార్యదర్శి తెలియకుండా రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పరిశుద్ధ కార్మికులకు శాఖ పరమైన చర్యలు తప్పవని ఆమె అన్నారు.

## విద్యను అభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దు

**-పెద్దపల్లి డీఈఓ మాధవి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని పెద్దపల్లి జిల్లా డీఈవో డి.మాధవి అన్నారు. గురువారం రామగిరి మండలం కలవచర్ల ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా బోధన అభ్యాసన పరికరాలు, దృశ్య పరికరాల ద్వారా విద్యా సులువుగా గ్రహించి అర్థం చేసుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నారని అన్నారు. పదవ తరగతి గణిత ఉపాధ్యాయుడు సత్యనారాయణ సమక్షంలో గణితంలో విద్యార్థులు నేర్చుకున్న విద్యను పరీక్షించి డీఈవో డి.మాధవి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం తూము శోభన్ రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మకు దరఖాస్తు చేసుకోండి

**-బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మకు దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల బీజేపీ అధ్యక్షులు మొల్మురి. శ్రీనివాస్ కోరారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఈ పథకానికి అర్హులని, రూ.3 లక్షల వరకు రుణాలు అందిస్తారని, ఐదు శాతం వడ్డీ మాత్రమే పడుతుందని అన్నారు. వడ్రంగులు, రజకులు, కుమ్మరి, కమ్మరి, తాపీ మేస్త్రీలు, నాయి బ్రాహ్మణులు, లోహపు పని చేసేవారు, స్వర్ణకారులు, పూలదండల తయారీ వారు, విగ్రహాలు తయారు చేసేవారు, ఇంటి తాళాల తయారీదారులు, ఇనుప పరికరాలు తయారు చేసేవారు తదితరులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని 18 కులస్తులు వినియోగించుకోవచ్చు అని అన్నారు. త్వరగతిన దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కుల వృత్తుల వారికి శిక్షణ కూడా ఇస్తరాని, శిక్షణ ఇచ్చే సమయంలో రోజుకు రూ.500 చొప్పున ఇస్తారని ఆయన తెలిపారు.మీ-సేవ ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు దీనికి అర్హులని తెలిపారు. గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్ లు గ్రామాలలో అందరికీ విన్నవించాలని కోరారు.



## పల్లె దవాఖానా కు డాక్టర్ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మండలంలోని కలవచర్ల పల్లె దవాఖాన డాక్టర్ గా మూల దేవేందర్ రెడ్డి ను నియమించారు. గతంలో పనిచేస్తున్న ధీరజ ఐదు నెలల క్రితం ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళిపోయింది. గ్రామంలో డాక్టర్ లేక ఇబ్బందులు పడుతున్నామని తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత అధికారులను ఆదేశించగా నూతన డాక్టర్ గా మూల దేవేందర్ రెడ్డి నీ నియమించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య లు శాలువా కప్పి సన్మానం చేశారు. గ్రామస్తుల ఇబ్బందులు తెలిపిన వెంటనే స్పందించి నూతన డాక్టర్ నియమానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని కాయకల్ప అవార్డు బృందం సభ్యులు డాక్టర్ హరిప్రియ, క్వాలిటీ మేనేజర్ సురేష్ లు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను చూసి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, ఏవో డాక్టర్ నారాయణ రెడ్డి లతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందితో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ మేనేజర్ సాగర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన అధికారులు..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహశీల్దార్ అరిఫోద్దిన్, నాయబ్ తహశీల్దార్ సుదాటి కోటేశ్వర్ రావు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆరిపోద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజి రెడ్డి, మండల గీర్దావర్ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, రంజిత్, రాజేందర్, కృష్ణ, రికార్డు అసిస్టెంట్ చిరంజీవి, శ్రీనివాస్, ఓదెలు,కుమార్, చైన్ మెన్ రఘు, ఆపరేటర్లు నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు-చెన్నై ఉపాధ్యాయ వర్క్ షాపులకు దూసి కౌండిన్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాల, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు దూసి కౌండిన్య కి, కేంద్ర శాస్త్రీయ,పారిశ్రామిక పరిశోధన పరిషత్ రీజనల్ హెడ్ క్వార్టర్స్ -బెంగళూరు వారి ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఈ నెల 23, 24 వ తేదీలలో నిర్వహించే ఉపాధ్యాయుల వర్కుషాప్ కు హాజరు కావలసినదిగా ఆహ్వానం అందింది. ఈ వర్కుషాప్ లో కౌండిన్య ఆటలు మరియు బొమ్మల సహాయంతో భౌతిక శాస్త్రాన్ని సులభంగా బోధించే పద్ధతులపై అక్కడి ఉపాధ్యాయులకు మరియు జూనియర్ లెక్చరర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇదే అంశంపై ఈనెల 25 ,26వ తేదీల్లో చెన్నైలో నిర్వహించనున్న ఉపాధ్యాయ కార్యశాలకు కూడా శిక్షకుడిగా తమిళనాడు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందుకున్నారు.రెండు రాష్ట్రాల్లో నిర్వహించే ఉపాధ్యాయ కార్యశాలలకు, శిక్షకుడిగా ఆహ్వానం అందుకున్నందుకు గాను , పాఠశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ వారిని అభినందించారు.

## మంత్రి చొరవతో రేణుక ఎల్లమ్మ దేవాలయం కు కరెంట్ సరఫరా

**సూర్య, సెంటినరీ కాలనీ:**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కు కరెంట్ సరఫరా చేయగలరని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని లద్నాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు విన్నవించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి రామగిరి మండలం ఎన్పీడీసీఎల్ ఏఈ కి ఫోన్ చేసి మాట్లాడి కరెంట్ సరఫరా చేయగలరని తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి కి కరెంట్ ఇప్పించిన మంత్రి శ్రీధర్ బాబు కి మరియు ఏఈ లకు లద్నాపూర్ గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జమ్మికుంట సిఐ వరగంటి రవి**

**సూర్య, జమ్మికుంట రూరల్**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట సిఐ వరగంటి రవి అన్నారు. జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో శుక్రవారం సైబర్ నేరాలు యువత చెడు అలవాట్లు పై అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు మార్గంలో వెళ్లరాదని ఆయన సూచించారు. మైనర్ డ్రైవింగ్, సీసీ కెమెరాలు, డ్రగ్స్ మీద తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

